క్లుప్తంగా

నామినేషన్ల పరిశీలన..
ఖమ్మంలో 3, పాలేరులో 2 తిరస్కరణ

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ చేసేందుకు 39 మంది అభ్యర్థులు 59 సెట్ల నామినేషన్ల పత్రాలను దాఖలు చేయగా సోమవారం వాటిని పరిశీలించారు. నామినేషన్ల పరిశీలనలో ముగ్గురు అభ్యర్థుల నామినేషన్లను ఎన్నికల అధికారులు తిరస్కరించారు. సీపీఎం అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన అఫ్రోజ్ సమీనా, ఇద్దరు స్వతంత్ర అభ్యర్థులు పలిమేల మురళి, గంగుల పుల్లారావుల పత్రాలను తిరస్కరించారు. సీపీఎం తరుపున ప్రధాన అభ్యర్థి బరిలో ఉండడంతో సమీనా నామినేషన్‌ను తిరస్కరించారు. ఇక స్వతంత్ర అభ్యర్థి పలిమేల మురళి సరైన అఫిడవిట్ అందజేయకపోవడంతో, గంగుల పుల్లారావు మద్దతుదారుల్లో ఒకరికి ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన వారు కాకపోవడంతో వారి నామినేషన్‌ను తిరస్కరించారు. 36 మంది నామినేషన్ల పత్రాలు సరిగా ఉన్నట్లు అధికారులు తెలిపారు.

ఖమ్మంరూరల్: పాలేరు నియోజకవర్గంలో దాఖలైన నామినేషన్‌లలో సోమవారం నిర్వహించిన స్క్రూటినీలో ఇద్దరు అభ్యర్థులకు సంబంధించిన రెండు నామినేషన్‌లు తిరస్కరణకు గురయ్యాయని ఆర్‌ఓ రాజేశ్వరి తెలిపారు. బండి రమేష్, అనుగంటి నాగరాణి లు సరైన ధృవపత్రాలు సమర్పించకపోవడంతో తిరస్కరణకు గురయ్యాయి. కాగా మొత్తం 42మంది అభ్యర్థులు 59సెట్ల నామినేషన్‌లు దాఖలు చేయగా సోమవారం నాటికి ఇంకా 40 మంది బరిలో ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మంవ్యవసాయం: ఖమ్మం నగరంలోని టౌన్–1 గాంధీచౌక్ 33/11 కేవీ సబ్‌స్టేషన్ 11 కేవీ శివాలయం రోడ్ ఫీడర్ పరిధిలో విద్యుత్ మరమ్మతులు కారణంగా మంగళవారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ మాల్విక సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కారణంగా ఎమ్మార్వో ఆఫీస్ రోడు, సాయిరాం థియేటర్ రోడ్, మోతీనగర్, బొక్కలగడ్డ, పంపింగ్ వెల్ రోడ్, ఫిల్టర్ బెడ్, పంపింగ్ వెల్ రోడ్డు ఆటోస్టాండ్, పెద్దమ్మ తల్లి గుడి తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు.

తిరుమలాయపాలెం: మండలంలోని పాతర్లపాడు, హైదర్ సాయిపేట, పిండిప్రోలు, తిప్పరెడ్డిగూడెం సబ్ స్టేషన్‌ల పరిధిలో విద్యుత్ మరమ్మతుల దృష్ట్యా మంగళవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ట్రాన్స్‌కో ఏఈ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. రైతులు, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

గోశాలకు దాణా వితరణ

ఖమ్మంగాంధీచౌక్: ఆశ్వయుజ మాసం బహుళ అమావాస్య దీపావళి పర్వదినం సందర్భంగా శ్రీ స్తంభాద్రి సేవా సమితి ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని ఓం శ్రీ కృష్ణ గోశాలకు సోమవారం రూ. 54 వేల విలువైన దాణాను వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీనరసింహారావు, కార్యదర్శి పెనుగొండ శ్రీనివాస రావు, సోమారపు సుదీర్, సభ్యులు దేవరశెట్టి రామారావు, సూరినేటి మల్లేశం, బొగ్గవరపు నర్సింహారావు, చల్లా రమేష్, పి సాయికుమార్, సుంకర యల్లారావు, సిరికొండ వెంకటేశ్వర్లు, కందిబండ నర్సింహారావు, వీవీ సుబ్బారావు, గోశాల నిర్వాహకులు కేసా హనుమంత రావు, చైన్‌సింగ్ దాతలు తదితరులు పాల్గొన్నారు.

నగరంలో సినిమాలు

తిరుమల	టైగర్–3
వినోద	భగవంత్ కేసరి
సాయిరాం	జపాన్
ఆదిత్య	మా ఊరి పొలిమేర 2
శ్రీనివాస	జిగర్‌తండా డబుల్ ఎక్స్

\- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	34	బచ్చలికూర	3
వంకాయ	26		10
బెండకాయ	26	పాలకూర	3
పచ్చిమిర్చి	40		20
కాకర	26	చుక్కకూర	3
బోడ కాకర	80		20
బీర	36	తోటకూర	2
దొండ	18		10
పొట్లకాయ	26	గోంగూర	2
చిక్కుడు	56		10
గోరుచిక్కుడు	36	మెంతికూర	2
క్యాబేజీ	20		20
క్యాలీఫ్లవర్	30	కొత్తిమీర	1
ఆలుగడ్డ	20		30
చామగడ్డ	44	పుదీన	1
క్యారెట్	50		20
క్యాప్సికం	36	-ఖమ్మం వ్యవసాయం	

ఆనందాల దీపావళి

- భక్తిశ్రద్ధలతో లక్ష్మీపూజలు
- కనువిందు చేసిన దీపాలంకరణలు
- బాణాసంచాతో ఆనందాలను పంచుకున్న పిల్లలు, యువత


కాకరవత్తులు వెలిగిస్తున్న దంపతులు

ఖమ్మంగాంధీచౌక్: వెలుగులు నింపే దీపావళి పండుగ ప్రతీ ఇంటా ఆనందాలను పంచింది. ఆదివారం జిల్లా వ్యాప్తంగా కాంతుల పండుగ కన్నుల నిండుగా జరుపుకున్నారు. కులమతాలతో సంబంధం లేకుండా అన్ని వర్గాల ప్రజలు స్నేహ భావంతో సంబురాలు జరుపుకున్నారు. ఇళ్లను శుభ్రం చేసుకొని, నూతన వస్త్రాలను ధరించి, నూతనంగా కొనుగోలు చేసిన వెండి, బంగారాలను పూజలో ఉంచి ధనలక్ష్మిని ఆరాధించారు. కొందరు తమ ఇష్టమైన ఆలయాలను దర్శించి పూజలు చేసుకోగా, మరికొందరు ఇళ్లలోనే ఇష్ట దైవాలను కొలుచుకున్నారు, సామూహిక నోములను ఆచరించారు. త్రయోదశి రోజున ఏ వస్తువు కొనుగోలు చేసినా శుభం జరుగుతుందనే నమ్మకంతో కొందరు నూతన వస్తువులను, వాహనాలను కొనుగోలు చేసి పూజలు చేశారు. కొందరు ఆరోగ్యం కోసం ధన్వంతరీ జయంతి, శ్రీమన్నారాయణున్ని పూజిస్తే లక్ష్మీదేవి అనుగ్రహిస్తుందని భావించి ఆ పూజలు చేశారు. సాయంత్రం ప్రతీ ఇంటా ముగ్గులు వేసి మట్టి ప్రమిదల్లో నూనె పోసి దీపాలను వరుసలో ఉంచి పూలతో అలంకరించి మహిళలు ఆనందంగా వెలిగించారు. ఊరు, వాడలన్నీ దీపకాంతుల వెలుగులతో కళకళలాడాయి. ప్రజలు ఒకరికొకరు దీపావళి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఖమ్మం నగరంలోని శ్రీ గుంటు మల్లేశ్వర స్వామి దేవాలయం, శ్రీ స్తంభాద్రి లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంతో పాటు వివిధ ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. జిల్లాలోని శివాలయాలను భక్తులు ఎక్కువగా సందర్శించారు.


దీపాలతో మహిళలు

బాణసంచాతో సందడి..

విభిన్నమైన బాణసంచాలు కాల్చి పిల్లలు, యువత పెద్దలు సందడి చేశారు. నగరంతో పాటు జిల్లా వ్యాప్తంగా బాణ సంచా విక్రయాలు పెద్ద ఎత్తున జరిగాయి. తారాజువ్వలు, మతాబులు, చిచ్చుబుడ్లు, లక్ష్మీబాంబులు, ఆటం బాంబులు కొనుగోలు చేసి కాల్చారు.

ఖమ్మం మార్కెట్‌లో డాలర్ చెల్లదు..

- గెలవలేక నామినేషన్ తిరస్కరించాలని అధర్మ పోరాటం
- ఎన్నికల ప్రచారంలో మంత్రి, బీఆర్‌ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మంమయూరిసెంటర్/ఖమ్మం అర్బన్: డాలర్ ఖమ్మం కూరగాయల మార్కెట్‌లో చెల్లదని, తనపై పోటీ చేసే వ్యక్తి ఇక్కడ చెల్లడని మొదటి నుంచి చెప్తున్నానని ఖమ్మం బీఆర్‌ఎస్ అభ్యర్థి, మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. తనపై పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి ఓల్డ్ అవుట్‌డేటెడ్ ఐఫోన్–5 లాంటి వెర్షన్ అని, తాను అప్‌డేటెడ్ లేటెస్ట్ ఐఫోన్–15లా పని చేసే వ్యక్తినన్నారు. ఆదివారం, సోమవారం నగరంలోని పలు డివిజన్లలో ఇంటింటి ప్రచారం, రోడ్‌షో, ఆత్మీయ సమ్మేళనంలో పువ్వాడ అజయ్‌కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహించి, ఓటర్లను ఓట్లు అభ్యర్థించారు. నగరంలోని శ్రీ శ్రీ సర్కిల్ లోని హ్యుందాయ్ షోరూంలో భారత్ గ్రూప్స్ అధినేత కేసా శ్రీకాంత్ ఆధ్వర్యంలో సంస్థ ఉద్యోగులు, సిబ్బందితో ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొని మాట్లాడారు. శ్రీనివాసనగర్‌లో టిఫిన్ సెంటర్ నిర్వాహకురాలు పువ్వాడకు టిఫిన్ తినిపించి ఆశీర్వదించారు. నగరంలోని చర్చ్‌కాంపౌండ్ సీఎస్‌ఐ చర్చిలో ప్రార్థనలకు పువ్వాడ అజయ్‌కుమార్ హాజరయ్యారు.

నామినేషన్ తిరస్కరించాలని అధర్మ పోరాటం

రఘునాథపాలెం: తనపై గెలవలేక తప్పుడు మార్గంలో వెళ్తూ తన నామినేషన్‌ను తిరస్కరించాలి కాంగ్రెస్ అభ్యర్థి అధర్మపోరాటంకు కొనసాగుతుందని ఇలాంటి కుటిలప్రయత్నాలు ఓటర్లు గమనిస్తూనే ఉన్నారని బీఆర్‌ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ అన్నారు. మండలంలోని కోయచలక, రేగులచలక గ్రామాల్లో రోడ్‌షో నిర్వహించి అనందరం జంక్షన్‌లో ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. ఆయా కార్యక్రమాల్లో డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, మేయర్ పునుకోల్లు నీరజ, ఏఎంసీ చైర్మన్ దోరేపల్లి శ్వేత సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, బీఆర్‌ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, సరిపుడి సతీష్, వల్లభనేని రామారావు, మారగాని సుదర్శన్, జాబిశెట్టి శ్రీనివాస్, వంగవీటి శ్రీనివాస రావు, షకీల్ పాషా, చారి, కౌశిక్, షేక్ షకీన, సాదిక్, కేసా సుభాష్ చంద్రబోస్, శ్రీకాంత్, జనరల్ మేనేజర్ కృష్ణ, సర్వీస్ జీఎం సుజీత్, ఆర్కా షోరూం మానేజర్ వేంకటేశ్వరరావు, వెంకన్న, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు మాధంశెట్టి హరిప్రసాద్, రేగులచలక సర్పంచ్ కొర్లపాటి రామారావు, నాయకులు వెంకటేశ్వర్లు, శ్రీను, గుత్తా రవి, దొంతు సత్యనారాయణ, నరసింహారావు, కుర్రా భాస్కర రావు, లక్ష్మణ్ నాయక్, వెంకట్ పాల్గొన్నారు.


ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న పువ్వాడ అజయ్‌కుమార్, పక్కన శ్వేత, నాయకులు

పువ్వాడ సతీమణి ప్రచారం..

ఖమ్మంమయూరిసెంటర్: ఖమ్మం బీఆర్‌ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్‌ను గెలిపించాలని ఆయన సతీమణి వసంతలక్ష్మీ సోమవారం 52వ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్పొరేటర్ రమ, కొల్లు పద్మ, సుజాతరెడ్డి, చంద్రిక ఉన్నారు.

కాళేశ్వరం పేరుతో రూ.లక్ష కోట్లు వృథా..


మాట్లాడుతున్న పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పక్కన నాయకులు

- ఆత్మీయ సమ్మేళనం, ప్రచారంలో కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి

ఖమ్మంరూరల్: తెలంగాణాకే తలమానికంగా అని చెప్పి కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించారని, కానీ నిర్మాణంలో లోపాలుండటంతో మేడిగడ్డ వద్ద ప్రాజెక్ట్ కుంగిపోయి రూ.లక్ష కోట్లు వృథా అయ్యాయని అయినా కేంద్రం సీఎం కేసీఆర్‌పై చర్యలు తీసుకుని ఎందుకు అరెస్ట్ చేయలేదని పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గుర్రాలపాడు, వెంకటగిరిల్లో జరిగిన ఎన్నికల ప్రచార సభల్లో పొంగులేటి మాట్లాడారు. ప్రస్తుత ఎంఎల్‌ఏ తాను లోకల్ అంటున్నాడని, ఆ ఎంఎల్‌ఏ లోకల్ ఎలా అవుతాడని, ఓడిపోతే తట్టబుట్టా సర్దుకుని హైదరాబాద్‌కు పోతారని తెలిపారు. భైరు హరినాధబాబు, రాయల. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

షర్మిల నిర్ణయం హర్షణీయం..

ప్రభుత్వ వ్యతిరేక ఓట్లు చీలొద్దని, కాంగ్రెస్‌కు నష్టం జరగొద్దని మంచి మనసుతో కాంగ్రెస్ పార్టీకి మద్దతునివ్వాలని వైఎస్సార్‌టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల తీసుకున్న నిర్ణయం హర్షణీయమని కాంగ్రెస్ పాలేరు అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆదివారం మండలంలోని సత్యనారాయణపురంలో గల టీసీవీరెడ్డి ఫంక్షన్‌హాల్‌లో వైఎస్సార్ టీపీ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అదే విధంగా సోమవారం రాజీవ్‌గృహకల్పలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నాగేశ్వరరావు, మద్దినేని స్వర్ణకుమారి, కూర్మారావు, శేఖర్, వెంకటరెడ్డి, వైఎస్సార్‌టీపీ, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

నేలకొండపల్లి: ఫాంహౌస్‌లో గడిపే సీఎం కావాలా ఇందిరమ్మ రాజ్యం కావాలా ప్రజలే తేల్చుకోవాలని పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మండలంలోని రాయగూడెం, అప్పలనరసింహాపురం, కొంగర, కట్టుకాసారాం గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో పలువురు పార్టీలో చేరారు.


ప్రచారం నిర్వహిస్తున్న ప్రసాద్‌రెడ్డి

పొంగులేటి కుటుంబసభ్యుల ప్రచారం..

పాలేరు కాంగ్రెస్ అభ్యర్థి పొంగులేటి శ్రీనివాసరెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ కుటుంబ సభ్యులు విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. నేలకొండపల్లి మేజర్ పంచాయతీలో పొంగులేటి ప్రసాద్‌రెడ్డి, పొంగులేటి శ్రీలక్ష్మి, పొంగులేటి మాధురి, పొంగులేటి హర్షారెడ్డి ఇంటింటి ప్రచారం చేపట్టారు. ఉప సర్పంచ్ లక్క ఏడుకొండలు, వంగవీటి నాగేశ్వర రావు, శంకర్, వెంకన్న, చిదుమల జానారెడ్డి, కిషోర్, నరేష్, నగేష్, రాంబాబు, బ్రహ్మం, రాం భాస్కర్, సత్యనారాయణ పాల్గొన్నారు.

ప్రజాసమస్యల పరిష్కారానికి పాటుపడతా..

కూసుమంచి: పాలేరు నియోజకవర్గం నుండి తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే ప్రజాసమస్యల పరిష్కారానికి పాటుపడతానని సీపీఎం పాలేరు అభ్యర్థి తమ్మినేని వీరభద్రం వెల్లడించారు. మండలంలోని పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో పాలకపక్షాలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని ఆరోపించారు. ఈమేరకు తనను గెలిపించాలని ఆయన కోరారు. నాయకులు బండి రమేష్, బుగ్గవీటి సరళ, భారతి, ఎడవెల్లి రమణారెడ్డి, గురుమూర్తి, సన్మంతరావు, గంగాధర్, రాజు, గన్యా నాయక్, కర్ణబాబు, బాసునాయక్ పాల్గొన్నారు.

నేలకొండపల్లి: మండలం లోని మోటాపురం, రాజేశ్వరపురం, అమ్మగూడెం, చెన్నారం, కొత్తూరు, మంగ్రాజుపల్లి గ్రామాల్లో తమ్మినేని వీరభద్రం ప్రచారం నిర్వహించారు. నాయకులు బీ.వెంకట్, మండల కార్యదర్శి కె.వీ.రెడ్డి పాల్గొన్నారు.


ప్రచారం నిర్వహిస్తున్న తమ్మినేని

మహిళల రక్షణలో విఫలం


మాట్లాడుతున్న శిరోమణి

ఖమ్మంమయూరిసెంటర్: తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో బీఆర్‌ఎస్, బీజేపీ, ఎంఐఎం లను ఓడించాలని పీఓడబ్ల్యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ శిరోమణి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సంఘ ముఖ్య నాయకుల సమావేశంలో శిరోమణి మాట్లాడుతూ.. కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మహిళలపై హత్యలు, అత్యాచారాలు జరుగుతున్నా అడ్డుకోవడంలో విఫలమైందని, నిందితులను కాపాడేందుకు ఆ ప్రభుత్వం ప్రయత్నించిందన్నారు. మణిపూర్‌లో మహిళలపై జరిగిన ఘోరమైన హత్యాకాండను చోద్యం చూసిందన్నారు. కేసీఆర్ ప్రభుత్వం మహిళా వ్యతిరేక విధానాలను అవలంభిస్తుందని అన్నారు. సంఘ జిల్లా అధ్యక్షురాలు జి.లలిత అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి ఏ.మంగతాయి, ఉపాధ్యక్షురాలు టి.ఝాన్సీ, కోశాధికారి శీలం పూలమ్మ, బందెల లలిత, గుడిచుట్టూ వసుమతి, పరిమళ, వెంకటనరసమ్మ, అనసూయ తదితరులు పాల్గొన్నారు.

మేమొస్తేనే ప్రజలకు నిజమైన దీపావళి


మాట్లాడుతున్న నాగేశ్వరరావు

ఖమ్మంఅర్బన్/ఖమ్మంవన్‌టౌన్/ రఘునాథపాలెం: వచ్చేనెల 3 తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుతోనే ప్రజలకు నిజమైన దీపావళి అని మాజీ మంత్రి, ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. ఖమ్మంలోని పలు డివిజన్ల తోపాటు రఘునాథపాలెంలో జరిగిన ఆత్మీయ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. ఖమ్మంలో ట్రాఫిక్ కష్టాలు లేకుండా నాలుగు వైపులా జాతీయ రహదారులతో రింగ్ రోడ్డుకు ప్రణాళిక సిద్ధం చేశానని, నాగపూర్ – అమరావతి జాతీయ రహదారి మంజూరుతో భూమి విలువ పెరిగిందని తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నగర అధ్యక్షుడు మహ్మద్ జావీద్, మందడపు బ్రహ్మారెడ్డి, కార్పొరేటర్ రఫీదాబేగం, నాగండ్ల దీపక్‌చౌదరి, తాతా రఘు, జగన్, నర్సింహారావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

నామినేషన్‌ను తిరస్కరించాలి..

ఖమ్మం బీఆర్‌ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ నామినేషన్ నిబంధనల ప్రకారం లేదని కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు ఆరోపించారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఇచ్చిన ఫార్మెట్ అన్ని కాలమ్స్ నింపలేదని తెలిపారు. ఈ విషయమై ఆర్‌ఓకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోకపోవడంతో కలెక్టర్ గౌతమ్‌కు ఫోన్‌లో వివరించడమేకాక రాతపూర్వకంగా ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. కాగా, జనసేన నాయకుడు ఎం.డీ.సాధిక్‌ఆలీతో పాటు గడ్డం మహేష్, బోడ వినోద్, ఇంద్ర సమా పలువురు ఖమ్మం కాంగ్రెస్ అభ్యర్థి తుమ్మల నాగేశ్వరరావు సమక్షాన హస్తం గూటికి చేరారు. కమర్తపు మురళి, ఖాదర్‌బాబా, సాధు రమేష్‌రెడ్డి, పోట్ల వీరేందర్ పాల్గొన్నారు.


ఫ్లెక్సీ ఏర్పాటు చేస్తున్న పంచాయతీ కార్యదర్శి

నిత్యం ప్రజా సమస్యలపై పోరాటం

ఖమ్మంమయూరిసెంటర్: నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే సీపీఎం అభ్యర్థిగా ఖమ్మంలో తనను గెలిపించాలని యర్రా శ్రీకాంత్ కోరారు. పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు వై.విక్రమ్‌తో కలిసి ఆయన నగరంలోని బైపాస్ రోడ్డు కూరగాయల మార్కెట్ తోపాటు పలు కాలనీల్లో ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడగా నాయకులు బోడపట్ల సుదర్శన్, దొంగల తిరుపతిరావు, రమ్య, సత్తెనపల్లి శ్రీను, అమరావతి, రమేష్, జె.వెంకన్న బాబు, భూక్యా ఉపేందర్‌నాయక్, ఎం.డీ.గౌస్, భద్రం, షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

అన్నదానం

ఖమ్మంగాంధీచౌక్: త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయరు స్వామి జన్మదినం సందర్భంగా వికాస తరంగిణి సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఖమ్మం నగరంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. నగరంలోని జెడ్పీ సెంటర్లో అన్నం సేవా ఫౌండేషన్‌లో అన్నదాన కార్యకరమాలను నిర్వహించారు. శ్రీనివాస మెడికల్ డిస్ట్రిబ్యూటర్ దొడ్డనేని వెంకటకుమార్, మౌనిక, పావని సహకారంతో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించి మందులను అందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, వికాస తరంగిణి ప్రతినిధి పోలా శ్రీనివాస్, రాధ, లక్ష్మీనారాయణ, వెంకటేశ్వర్లు, రాజ్యలక్ష్మీ, మధుసూదన్ రావు, అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

కామేపల్లి: ఎస్సీ వర్గీకరణకు త్వరలోనే కమిటీ వేస్తానని ప్రధానమంత్రి ప్రకటించడం పట్ల మండల బీజేపీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలోని బీజేపీ పార్టీ ఎన్నికల కార్యాలయం ఎదుట ప్రధానమంత్రి మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. నాయకులు ఇల్లెందు బీజేపీ అభ్యర్థి ధరావత్ రవీందర్‌నాయక్, మండలాధ్యక్షుడు జర్పుల రామారావు, భూక్యా శ్రీనునాయక్, పోలూరి రామచంద్రయ్య, మల్లెంపాటి బసవయ్య ,రాయల రమణయ్య, భద్రయ్య పాల్గొన్నారు.

ఫ్లెక్సీల ఏర్పాటు

కామేపల్లి: ఈనెల 30న జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో భాగంగా గ్రామాల్లో భారత ఎన్నికల సంఘం ఓటర్ హెల్ప్‌లైన్‌కు సంబంధించిన ఫ్లెక్సీలను అధికారులు ఏర్పాటు చేశారు. ఫిర్యాదులకు సంబంధించిన ఫోన్ నంబర్ వివరాలను తెలుపుతూ వీటిని ఏర్పాటు చేశామని సంబంధిత అధికారులు తెలిపారు.

లోకల్ బిడ్డను.. ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా..

- బీఆర్‌ఎస్ పాలేరు అభ్యర్థి కందాళ ఉపేందర్‌రెడ్డి

తిరుమలాయపాలెం: మీ కష్ట సుఖాలలో పాలుపంచుకుంటూ అనేక సార్లు గ్రామాలలో పర్యటించా తాను లోకల్ బిడ్డను తనను ఈ ఎన్నికల్లో ఆశీర్వదించాలని పాలేరు బీఆర్‌ఎస్ అభ్యర్థి కందాళ ఉపేందర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని హస్నాబాద్, లక్ష్మీదేవిపల్లితండా, రఘునాథపాలెం, మంగళిబండతండా, సుద్దవాగుతండా, ముజాహిదీపురం, జల్లెపల్లి, చంద్రుతండా, జోగులపాడు గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలలో మాట్లాడారు. తెలంగాణలో పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రపంచంలో ఎక్కడా లేని పథకాలను రాష్ట్రంలో అమలు చేశారన్నారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, దళిత బందు, బీసీ బందు, కేసీఆర్ కిట్టు ఇలా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత కేసీఆర్ గారికే దక్కిందన్నారు. ఈనెల 30న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి అసెంబ్లీకి పంపితే నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో గెలిచేది బీఆర్‌ఎస్ ప్రభుత్వమేనని, సమస్యలన్ని పరిష్కారం అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే భానోతు చంద్రవతి, జీవన్ కుమార్, భాషబోయిన వీరన్న పలు గ్రామాల సర్పంచ్‌లు తదితరులు పాల్గొన్నారు.


మంగళిబండతండాలో గిరిజనులతో కలిసి కోలాటం ఆడుతున్న కందాళ ఉపేందర్‌రెడ్డి

సేవలు అభినందనీయం

ఖమ్మం సహకారనగర్: చింతకాని మండలం కొదుమూరు పాఠశాల హెచ్‌ఎం పోటు శ్రీనివాసరావు కూసుమంచి మండలం జక్కేపల్లి పాఠశాలకు బదిలీపై వెళ్లిన సందర్భంగా సోమవారం నగరంలో హెల్పింగ్ హ్యాండ్స్ సంస్థ ఆధ్వర్యంలో అభినందన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రముఖ న్యూరోసర్జన్ అసాధారణ పెంటాల మాట్లాడుతూ.. కొదుమూరు పాఠశాలలో పిల్లల విద్యాభివృద్ధికి అహర్నిశలు కృషిచేసి వారికి మంచి పౌష్టికాహారం అందించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. అనంతరం శ్రీనివాసరావును ఘనంగా సన్మానించారు. తుళ్లూరు కోటేశ్వర రావు, హెల్పింగ్ హాండ్స్ బాధ్యులు చావా సత్యప్రసాద్, ఆళ్ల వెంకట్రావు, జానకి బోస్, తాత రాఘవయ్య, పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు మోత్కూరి మధు పాల్గొన్నారు.

గడ్డివాము దగ్ధం

నేలకొండపల్లి: మండల కేంద్రంలో భక్తరామదాసు ధ్యాన మందిరం సమీపంలో ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైంది. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన నగేష్ వరిగడ్డిని ఖాళీ స్థలంలో నిల్వ ఉంచాడు. ఈ మేరకు గడ్డివాముకు నిప్పు అంటుకుని గడ్డి దగ్ధమైంది. విషయం తెలుసుకుని ఫైర్ ఇంజన్ ఘటనా స్థలంకు వచ్చి మంటలను అదుపులోకి తీసుకొచ్చింది.

సత్య సమాజ నిర్మాణానికి కృషి


మాట్లాడుతున్న లతీఫ్

ఖమ్మం మామిళ్లగూడెం: మానవతా విలువలతో కూడిన సత్య సమాజ నిర్మాణానికి ప్రతీ ఒక్కరు కృషి చేయాలని జమాతే ఇస్లామి హింద్ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ రఖీబ్ హమీద్ లతీఫ్ అన్నారు. సోమవారం ఖమ్మంలోని అజీజ్‌గల్లీలోని సంఘం కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో రాష్ట్ర నాయకులు సాదిక్ అహ్మద్, జిల్లా ఉపాధ్యక్షుడు అబ్దుల్ సమీ, వన్‌టౌన్ అధ్యక్షుడు అబ్దుల్ మాలిక్, అబ్రార్‌అలీ, రఫీ, అస్మా అంజుం, హుస్సైన్‌బీ, ఖాసిం షాహిన్, అమెర్, మతిన్, ఖాసిం, ఖలీల్ అహ్మద్ ఖాన్, అబ్దుల్ సుబూర్, మజీబ్, ఇలియాస్, నిజాముద్దిన్, ఫయాజ్, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తి అదృశ్యంపై కేసు

కూసుమంచి: మండలంలోని రాజుపేట గ్రామానికి చెందిన నాగేంద్రాచారి (45) ఈనెల 8న ఇంట్లో నుండి బయటకు వెళ్లి తిరిగి రాకపోవటంతో సోమవారం అతని భార్య సులోచన ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నాగేంద్రచారికి కొన్నేళ్లుగా ఆరోగ్యం క్షీణించి మానసికంగా ఇబ్బంది పడుతున్నాడు. ఈక్రమంలో అప్పుడప్పుడు ఇల్లు విడిచి వెళ్లి తిరిగి వస్తుండేవాడు. కాగా ఈనెల 8న ఇంట్లో నుండి అతను బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కాళోజీకి ఘన నివాళి..

ఖమ్మం సహకారనగర్: ప్రజాకవి పద్మభూషణ్ కాళోజీ నారాయణరావు వర్ధంతిని నగరంలోని ఎస్ఆర్ అండ్ బీజీఎన్ఆర్ డిగ్రీ కళాశాలలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మహ్మద్ జకీరుల్లా కాళోజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాళోజీ అవార్డు గ్రహీత సీతారాం, తెలుగు విభాగాధిపతి రమేష్, వైస్ ప్రిన్సిపాల్ బీవీ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న అధ్యాపకులు, సిబ్బంది